ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 138 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 27 ఆగస్ట్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

## జూరాలకు మళ్లీ పెరిగిన వరద



గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు 26(ప్రభాత ఉదయం) ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి మళ్లీ పెరిగింది. ఎగువన కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుండడంతో సోమవారం సాయంత్రం జూరాల డ్యాంకు 93,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. దీంతో అధికారులు 24 గేట్ల ద్వారా 95,064 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నెట్టెంపాడుకు 750క్యూసెక్కులు, ఎడమ కాలువకు 820 క్యూసెక్కులు, కుడి కాలువకు 496, కోయిల్ సాగర్ కు 315 క్యూసెక్కులు వదులుతున్నారు. అదే విధంగా విద్యుదుత్పత్తికి 31,689 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తంగా 1,29,228 క్యూసెక్కులు అవుట్ ఫ్లో నమోదైంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 9.657 టీఎంసీలకు గాను ప్రస్తుతం 7.855 టీఎంసీలు నిల్వ ఉన్నాయి.


# నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

### త్వరలోనే మరో 35 వేల ఉద్యోగాల భర్తీ

**విద్యార్థుల వల్లనే తెలంగాణ పోరాటం**
**నిరుద్యోగులకు అండగా ప్రభుత్వం**
**త్వరలోనే యూనివర్సిటీల్లో విసిల నియామకం**
**తెలంగాణ అభివృద్ధే మా లక్ష్యం అన్న సీఎం**
**సివిల్స్ అభ్యర్థులకు లక్ష సాయం కింద చెక్కుల పంపిణీ**
**సచివాయంలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ వెల్లడి**



హైదరాబాద్, ఆగస్ట్ 26 (ప్రభాత ఉదయం): నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ఏర్పడ్డదే నిరుద్యోగుల సమస్యపై అని అన్నారు. విద్యార్థుల ఉద్యమం వల్లే రాష్ట్ర సాధన సాధ్యమైందని, నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 90 రోజుల్లో 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశా మని, మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నామని ఆయన ప్రకటించారు. సరైన సమయం లో నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. గ్రూప్-1, 2, 3 కావచ్చు.. ఇతర ఉద్యోగాలు కావచ్చు.. ఖాళీలను భర్తీ చేసేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఇక విద్యార్థులు, కంపెనీల మధ్య గ్యాప్ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు తాము నియామకాలు చేపడితే వాయిదా వేయాలని అంటున్నారని విపక్ష బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. వాళ్ల ఉద్యోగాలు పోయాకే నిరుద్యో గులు గుర్తుకొచ్చారని ఎద్దేవా ..మిగతా 2లో



## ప్రముఖుల కృష్ణాష్టమి శుభాకాంక్షలు

### గవర్నర్, సీఎం, విపక్ష నేతల అభినందనలు

హైదరాబాద్, ఆగస్ట్ 26 (ప్రభాత ఉదయం): గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్.. రాష్ట్ర ప్రజలకు కృష్ణాష్టమి శు భాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణ భగవానుడి కృపా కటాక్షాలు ప్రజలందరికీ అందాలని వారు ఆకాంక్షించారు. ఇందుకు సంబంధించి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'రాష్ట్ర ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శు భాకాంక్షలు. మానవ జీవితంలో 'గీత' బోధనలు ప్రభావశీలమైనవి. మానవుడి ప్రతి దశలోనూ కృష్ణ భగవానుడు కొలువై ఉంటాడు. ఆ శ్రీకృష్ణ భగ వానుడి కృపా కటాక్షాలు ప్రజలందరికీ అందాలని ప్రార్థిస్తున్నా' అని రేవంత్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. 'శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హార్దిక శుభాకాంక్షలు!' అని కేసీఆర్ పోస్ట్ చేశారు. ' వసుదేవ సుతం దేవం కంస చాణూర మర్దనమ్. దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్. సమస్త లోక రక్షకుడు యశోదానందనుడు, ధర్మాన్ని స్థాపించి, అధర్మాన్ని, అన్యాయాన్ని అంతం చేసిన పవిత్ర జగద్గురువు అవతార మూర్తి జన్మాష్టమి పర్వదినం. శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు' అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ పేర్కొన్నారు. వీరితోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీకి చెందిన ప్రముఖులంతా సోషల్ మీడియా వేదికగా కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.

## యూపీఐ తరహాలో యూఎల్ఐ సేవలు

### డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ జర్నీలో యూఎల్ఐ కీలక భూమిక
### ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడి



బెంగళూరు, ఆగస్ట్ 26 (ప్రభాత ఉదయం): యూపీఐ సేవల ద్వారా డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో కొత్తతరహా సేవలకు నాంది పలకనుంది. రుణాలు తీసుకోవడాన్ని సులభతరం చేయడం కోసం యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ ను జాతీయస్థాయిలో త్వరలో లాంచ్ ..మిగతా 2లో

## తెలంగాణలో వాతావరణ మార్పులు

### వైరల్ ఫీవర్స్, డెంగీ జ్వరాల విజృంభణ
### ఇప్పటికే ఆరుగురు మృత్యువాత



హైదరాబాద్, ఆగస్ట్ 26 (ప్రభాత ఉదయం): తెలంగాణలో వాతావరణ మార్పులతో వైరల్ ఫీవర్స్, డెంగీ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఆస్పత్రులకు రోగులు క్యూ కడుతున్నారు. వైరల్ ఫీవర్స్‌తో ఒకే రోజు ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గంగాదేవిపాడు గ్రామంలో ఈదుపుగంటి సామ్రాజ్యం (67) అనే మహిళకు వారం కింద జ్వరం రావడంతో ఆస్పత్రిలో చేరారు. అక్కడి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. అటు, ఇదే మండలం బ్రహ్మళకుంటకు చెందిన బానోతు కృష్ణ (50)కు వారం కింద ప్లేట్‌లెట్స్ పడిపోవడంతో కల్లూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. రెండు రోజుల కిందటే ఇంటికి వచ్చి పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. అలాగే, కామారెడ్డి - సదాశివనగర్ మండలంలోని భూంపల్లికి చెందిన మనస్విని (11)కి జ్వరం రాగా కుటుంబ సభ్యులు కామారెడ్డి ..మిగతా 2లో



## కొనసాగుతున్న హైడ్రా దూకుడు

### రాయదుర్గంలో ఆక్రమణల కూల్చివేత

హైదరాబాద్, ఆగస్ట్ 26 (ప్రభాత ఉదయం): నగరంలో హైడ్రా కూల్చివేతలు ఆక్రమణ దారుల గుండెల్లో దడ పుట్టిస్తున్నాయి. వరసగా కూల్చివేతలు చేస్తూ అక్రమార్కుల గుండెల్లో హైడ్రా నిద్రపోతోంది. పేద, ధనిక, సినిమా స్టార్లు, రాజకీయ నేతలు ఇలా ఎవరినీ వదిలిపెట్టకుండా కబ్జాలకు అడ్డుకట్ట వేస్తోంది. ప్రభుత్వ స్థలాన్ని అంగులం ఆక్రమించిన తీవ్రంగా స్పందిస్తోంది. తాజాగా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలో ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. రాయదుర్గం సర్వే నంబర్ 3, 4, 5, 72లోని ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా కట్టిన భవనాలను కూల్చివేస్తున్నారు. అయితే తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చర్యలు చేపట్టారంటూ జీహెచ్ఎస్‌సీ టౌన్ ప్లానింగ్ అధికారులను స్థానికులు అడ్డుకున్నారు. తమ ఇళ్లను కూల్చవద్దం టూ ఆందోళనకు దిగారు. అధికారులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అధికారుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి పోలీసులు భారీగా చేరుకున్నారు. పోలీసుల ఆధ్వర్యంలో కూల్చివేతల పర్వం సాగుతోంది. తెలంగాణ ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చారు. ప్రభుత్వ ఆస్తుల సంరక్షణెళి లక్ష్యంగా ఆ వ్యవస్థను ఏర్పాటు చేశారు. నగరంలో జనాభా పెరిగిపోతుండడంతో ఇష్టాను సారంగా చెరువులు, ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. సరైన పర్యవేక్షణ వ్యవస్థ లేకపోవడంతో ఇన్నాళ్లూ ఆక్రమణదారులు ..మిగతా 2లో

## పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల కిరాతకం

### ప్రయాణికులపై దుండగుల కాల్పులు
### 23 మంది దుర్మరణం చెందినట్లు గుర్తింపు



లాహోర్, ఆగస్ట్ 26 (ప్రభాత ఉదయం): పాకిస్థాన్‌లో దారుణం చోటుచేసుకుంది. కొందరు సాయుధులు రహదారిని అడ్డగించి, వాహనాల నుంచి ప్రయాణికుల్ని కిందికి దింపేసి కాల్పులు జరిపారు. బలూచిస్థాన్ లోని ముసాఖెల్ జిల్లాలో సోమవారం జరిగిన ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోయారని డాన్ మీడియా సంస్థ వెల్లడించింది ముసాఖెల్ జిల్లాలోని రరాషమ్‌లోని రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. కొందరు సాయుధులు దారిని అడ్డగించి, ..మిగతా 2లో

## ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి

### గతంలో ఇచ్చిన హామీ మేరకు సాగాలి
### సీఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ



హైదరాబాద్, ఆగస్ట్ 26 (ప్రభాత ఉదయం): ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను ఉచితంగా అమలు చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఉచితమని చెప్పి.. ఇప్పుడు ఫీజులు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. అధికారులకు లక్ష్యాలు విధిస్తూ ప్రజలను వేధిస్తున్నారని విమర్శించారు. ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలయ్యేలా చూసే బాధ్యత భారాస తీసుకుంటుందన్నారు. ఎన్నికలకు ముందు అన్ని ఫ్రీ అన్నారు.. ఇప్పుడేమో ప్రతిదానికి ఫీజులు వసూలు చేస్తున్నారంటూ హరీశ్‌రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఎల్ఆర్ఎస్ ..మిగతా 2లో

## కవితకు బెయిల్ వస్తుందన్న నమ్మకం

### ఢిల్లీకి వెళ్లిన కేటీఆర్ బృందం.. ఎమ్మెల్యేను వెంటేసుకుని పయనం



హైదరాబాద్, ఆగస్ట్ 26 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , హరీష్ రావుతోపాటు 20మంది ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు. లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ అయి జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ పై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఖచ్చితంగా బెయిల్ వస్తుందన్న నమ్మకంతో కేటీఆర్ ఉన్నారు. అందుకే జైలు నుంచి వచ్చే కవితకు స్వాగం చెప్పేందుకు అందరితో కలిసి వెళ్తున్నట్లుగా బీఆర్‌స్ లవర్గాలు చెబుతున్నాయి. కవిత మార్చి పదిహేనో తేదీ నుంచి జైల్లో ఉన్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి కూడా క్రమంగా దిగజారుతోంది. అదే సమయంలో ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నిందితులకు వరుసగా బెయిళ్లు వస్తున్నాయి. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం సిసోడియాకు బెయిల్ కూడా ఇచ్చింది. కవిత తరఫున ప్రమఖ లాయర్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తున్నారు. దీంతో ..మిగతా 2లో

# నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

మొదటి పేజీ తరువాయి...



చేశారు. విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూశారని మండిపడ్డారు. 90 రోజుల్లో 30 వేల మందికి నియామక పత్రాలు అందించామని ప్రస్తావించారు. దుక్కల్లాగా ఉన్న బావ, బామర్ధులు నిరుద్యోగ యువత కోసం అమరణ నిరాహారదీక్ష చేయాలని రేవంత్ విమర్శిం చారు. మా ప్రభుత్వం కష్టపడి చదువుతున్న విద్యార్థుల కోసం పని చేస్తోంది. పదేళ్లలో అధికారం కోసం పని చేసి ఇవాళ వాళ్లు రాజకీయ నిరుద్యోగులుగా మిగిలిపోయారు. మా కోసం మేము పని చేయము. మా కర్తవ్యం తెలంగాణ సమాజం కోసం కష్టపడి చేయడం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సెక్రెటరీయేట్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఈ సాయాన్ని అందజేశారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి రూ.1 లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ సాయంతో ఈపథకం కింద సాయం అందించారు. గత ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏంటో పదేళ్లు కళ్లారా చూశామని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్ సర్వెంట్లు కావాలని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు. సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని, మెయిన్స్‌లో ఉత్తీర్ణులైతే మళ్లీ ఆర్థికసాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. ఇక 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. సచివాలయంలోకి ఎవరూ రాకుండా గతంలో పోలీసు పహారా ఉండేదని, గత ప్రభుత్వం నిరుద్యోగుల గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు. నైపుణ్యాలు లేకపోవడంతోనే నిరుద్యోగ సమస్య పట్టిపీడిస్తోందని అన్నారు. యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2 వేల మందికి శిక్షణ ఇస్తామని, యంగ్ ఇండియా వర్సిటీలో ఏటా 20వేల మందికి శిక్షణ ఇస్తామని వెల్లడించారు. వచ్చే విద్యాసంవత్సరంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తామని, ప్రతి నియోజక వర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ సిద్ధమవుతాయని అన్నారు. అయితే గత ప్రభుత్వం వర్సిటీలను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. త్వరలో అన్ని వర్సిటీలకు నూతన వీసీలను నియమిస్తామని సీఎం రేవంత్ తెలిపారు. వర్సిటీల్లోని అన్ని ఖాళీ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, కొందరు ఉద్దేశపూర్వకంగానే నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారని, రాజకీయ లబ్ది కోసమే నిరుద్యోగులను వాడుకుంటున్నారని అన్నారు. ఉద్యోగ అర్హత పరీక్షలను వాయిదా వేస్తే నిరుద్యోగులకే నష్టమని, నిరుద్యోగులు చెప్పింది వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తమ ప్రాధాన్యత రైతులు, విద్యార్థులేనని రేవంత్ పేర్కొన్నారు.నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. 'చదువుకు తగిన నైపుణ్యాలు లేకపోవడంతో చాలా మంది ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో 25 నుంచి 30 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం.అని రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకానికి ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి కాలరీస్ నిధులు సమకూరుస్తోంది. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపి రఘురామిరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరాం తదితరులు పాల్గొన్నారు.



## అలలు పోయి.. శిలలు..

### విశాఖలో 400 మీటర్లు వెనక్కి వెళ్లిన సముద్రం

విశాఖపట్నం, ఆగస్టు26(ప్రభాత ఉదయం) ఇసుక తిన్నెలపై ఎగిరి.. చల్లగాలులు ఆస్వాదిస్తూ.. సాగర జలాల్లో ఆడాలని విశాఖపట్నంలోని ఆర్కే బీచ్‌కు చాలా మంది వెళ్తుంటారు. తీరా వెళ్లాక.. ఎగసిపడుతున్న అలలు చూసి వెనకడుగు వేస్తారు. శనివారం అలాంటి ఇబ్బందేం లేకుండా ఆ సముద్రుడే సుమారు 400 మీటర్లు వెనక్కి వెళ్లాడు. దీంతో పర్యాటకులు తీరంలో బయటపడ్డ రాళ్లపైకి చేరి ఉత్సాహంగా సెల్ఫీలు దిగారు. అయితే సాగర కదలికలు గమనించి అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

### మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్

### ఇంటింటికి వెళ్లి సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ

కొత్తకోట, ఆగస్టు 26 (ప్రభాత ఉదయం) సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం లాంటిదని మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ అన్నారు. సోమవారం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ సూచన మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటింటికి అందించడం జరిగిందని ప్రశాంత్ తెలిపారు. వెళ్లి అందించినట్లు మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ మాట్లాడుతూ... పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ నాయకులు పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు నాయకుల ఇండ్ల చుట్టు తిరిగేవాళ్లం అని ,తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ ఫలాలు ప్రజల ముందుకు తీసుకెళు న్నామన్నారు. ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో కొత్తకోట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు,మాజీ జడ్పిటిసి పిజె .బాబు, జిల్లా కార్యదర్శులు పి. కృష్ణ రెడ్డి, ఎన్ జే .బోయేజ్, వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి, కొత్తకోట పట్టణ సీనియర్ నాయకులు సలీం ఖాన్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, ముంత లక్ష్మయ్య, రంగ రెడ్డి,. శ్రీనివాస్ రెడ్డి,చర్ల పల్లి శేఖర్ రెడ్డి, జెసిపి . రాములు, సంద వెంకటేష్, మండల ప్రచార కార్యదర్శి . మోహన్ రెడ్డి, పట్టణ కార్యదర్శి . రవీందర్ రెడ్డి,కదిరే సాయిలు యాదవ్,సుభాష్, ముంత సాయిలు యాదవ్,సాయిరాం,మతిన్, కరాటే శీను, జైకే రాజు, ఈజాజ్ అలీ,యాదయ్య సాగర్, భాస్కర్, మహేష్,అంజన్న యాదవ్ , బాలరాజ్, మహేష్, మొద్దు నవీన్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, మహేష్, బాబా,రఫీక్, వినోద్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో వాతావరణ మార్పులు

మొదటి పేజీ తరువాయి...

పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలించాలని వైద్యులు సూచించారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ తీసుకొస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయింది. అటు, ఇదే కామారెడ్డి - సదాశివ నగర్‌లో నరేశ్ (29) అనే వ్యక్తి డెంగీతో మృతి చెందాడు. అలాగే, కరీంనగర్ - ధర్మారం మండలం నందిమేడారం గ్రామానికి చెందిన నేరెళ్ల ప్రశాంత్ (26) జ్వరంతో ప్రాణాలు కోల్పోయాడు. ఇతను స్థానికంగా చికిత్స తీసుకున్నా తగ్గకపోవడంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకున్నాడు. ఈ క్రమంలోనే తీవ్ర అస్వస్థతకు గురి కాగా కరీంనగర్‌కు తీసు కెళుతుండగా మార్గమధ్యలోనే చనిపోయాడు. మరోవైపు, మహబూబాబాద్ - కొత్తగూడ మండలం హనుమాన్ తండాలో రాజేందర్, సంధ్య దంపతులు హైదరాబాద్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ దంపతులు కుమార్తెకు 5 రోజుల కిందటే జ్వరం వచ్చి తగ్గింది. స్వగ్రామంలో పని ఉందని కూతురితో కలిసి వెళ్తుండగా.. దారిలో జ్వరం ఎక్కువై ఫిట్స్ వచ్చింది. ఈ క్రమంలోనే ఆమెను నర్సంపేటకు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే చనిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వైరల్ ఫీవర్స్, డెంగీ జ్వరాలతో రోగులు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. ఇదే అదనుగా కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రతి జ్వరాన్ని డెంగీ అని చెప్పి చికిత్స కోసం భారీగా వసూలు చేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు. పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. 'డెంగీ ఉదయం పూట కుట్టే ఏడిస్ దోమల ద్వారా వ్యాపించే ఓ సాధారణ జ్వరం. ఇది కార్పో వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతుంది. తీవ్ర జ్వరం, తలనొప్పి, కంటి లోపలి భాగం నొప్పి, వాంతులు, విరేచనాలు, కండరాలు, కీళ్లనొప్పులు, చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలు కన్పిస్తాయి. ప్లేట్ లెట్స్ సంఖ్య తగ్గుతుంది. అవి 20 వేలకు తగ్గినా ఇబ్బంది ఉండదు. తిరిగి అవే వృద్ధి చెందుతాయి. ప్రస్తుత సీజన్‌లో జ్వరాలతో ఎక్కువ మంది ఆస్పత్రులకు వస్తున్నారు. మరికొందరు నిర్లక్ష్యంతో సొంత వైద్యం చేసుకుంటున్నారు. అలా కాకుండా లక్షణాలు కన్పించిన వెంటనే వైద్యున్ని సంప్రదిస్తే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.' అని వైద్యాధికారులూ సూచించారు. మరోవైపు, రాష్ట్రంలో డెంగీ, విష జ్వరాల విజృంభణపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. 'రాష్ట్రంలో డెంగీ మరణాలు లేవని ప్రభుత్వం చెబుతోంది. కానీ ఒక్కరోజులో 5 మంది డెంగీతో చనిపోయినట్లు వార్తాకథనాలు పేర్కొంటున్నాయి. ఈ డేటాను ఎవరు ఎందుకు దాచిపెడుతున్నారని ట్విట్టర్ వేదికగా కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరిపడా మందులు లేవని.. చాలా ఆస్పత్రుల్లో ఒక్కో బెడ్‌పై ముగ్గురు, నలుగురు ఉండి ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

## లద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాలు

### సుసంపన్నమైన లద్దాఖ్ నిర్మాణమే లక్ష్యం

### ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ, ఆగస్ట్ 26 (ప్రభాత ఉదయం): కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌కు సంబంధించి ప్రధాని మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ ప్రాంతంలో కొత్తగా ఐదు జిల్లాలు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. ఎక్స్ వేదికగా ప్రకటించారు. దీనికి సంబంధించిన కార్యచరణ త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా..'సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన లద్దాఖ్‌ను నిర్మించేందుకు ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఐదు కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్ణయించింది. షామ్, నుబ్రా, జన్‌స్కర్, ద్రాస్, చాంగ్‌థాంగ్ అనే ఐదు జిల్లాలను త్వరలో ఏర్పాటు చేయనున్నాం. దీని ద్వారా పాలన మరింత పటిష్టం అవుతుంది. ఇకపై ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలు మెరుగ్గా అందుతాయి. లద్దాఖ్ ప్రజలకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం' అని రాసుకొచ్చారు. 2019లో అప్పటి ఎన్డీయే ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఒకటి జమ్మూకశ్మీర్ అయితే మరొకటి లద్దాఖ్. అప్పట్నుంచి లద్దాఖ్ ప్రాంతంలో లేహ్, కార్గిల్ అనే రెండు జిల్లాలు మాత్రమే ఉన్నాయి. ఈ ప్రాంతం కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటుంది. తాజా నిర్ణయంతో జిల్లాల సంఖ్య ఏడుకు పెరగనున్నాయి. దీనిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ సైతం స్పందించారు. లద్దాఖ్ ప్రజలకు మంచి పాలన అందించేందుకు ఇది ఒక మంచి అవకాశం ఆయన చెప్పారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో కేంద్ర ప్రభుత్వ ఫలాలు కిందస్థాయి వరకూ చేరుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లద్దాఖ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ ఓ ట్వీట్ చేశారు.

## కవితకు బెయిల్ వస్తుందన్న నమ్మకం

మొదటి పేజీ తరువాయి...

ఈసారి కవితకు బెయిల్ తప్పకుండా వస్తుందని బీఆర్ఎస్ నమ్మకం పెట్టుకుంది. కవితకు వచ్చే వారంలో బెయిల్ వస్తుందని గత నెలాఖరులో కేటీఆర్ భావం వ్యక్తం చేశారు. అయితే బెయిల్ రాలేదు. వాయిదా పడింది. ఇప్పుడు విచారణ జరుగుతూండటం.. సీబీఐ, ఈడీ కూడా.. బెయిల్ విషయంలో పెద్దగా అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం లేదని భావిస్తున్నారు. ఇప్పటికే సుదీర్ఘ కాలంగా కవిత జైల్లో ఉన్నారు. సీబీఐ చార్జిషీట్లు కూడా నమోదు చేసింది. దర్యాప్తుకూడా పూర్తయిందని తెలిపింది. ఈ క్రమంలో బెయిల్ అవకాశాలు మెరుగుపడినట్లుగా బీఆర్ఎస్ న్యాయవిభాగం నిపుణులు అంచనా వేస్తున్నారు. మరో వైపు రాజకీయ పరమైన కారణాలు కూడా కవితకు బెయిల్ దక్కడానికి కారణం కాబోతున్నాయని కొంత కాలంగా ప్రచారం గుప్పుమంటోంది. కానీ అలాంటి ప్రచారం కోర్టుల్ని అవమానించడమేనని జేపీ నేత బండి సంజయ్ ఘాటుగా తిప్పికొడుతున్నారు. కవితకు బెయిల్ వస్తే.. తర్వాత తెలంగాణలో రాజకీయ పరిణామాలు కూడా వేగంగా మారే అవకాశం ఉంది. కేసీఆర్ చాలా కాలంగా బయట కనిపించడం లేదు. ఆయన పూర్తిగా ఫామ్ హౌస్ కే పరిమితయ్యారు. ఇటీవలి కాలంలో పార్టీ నేతల్ని కూడా కలవడం లేదు. కవిత జైల్లో మగ్గిపోతూండటం వల్లనే ఆయన మానసిక వేదనకు గురవతున్నారని.. కకవిత విడుదలైన తర్వాత కేసీఆర్ రాజకీయంగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్న అభిప్రాయాన్ని బీఆర్ఎస్ నేతలు వ్యక్తం చేస్తున్నారు. కవితకు మంగళవారం బెయిల్ లభిస్తే ... తీహార్ జైలు నుంచి ఆమెకు పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికే అవకాశం ఉంది. తర్వాత కవిత రాజకీయ భవిష్యత్ పై ఆమె నిర్ణయం ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## యూపీఐ తరహాలో యూఎల్ఐ సేవలు

మొదటి పేజీ తరువాయి...

చేయనుంది. గతేడాదే 'ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్' పేరిట పైలట్ ప్రాజెక్టును ప్రారంభించిన ఆర్‌బీఐ.. అవి సత్ఫలితాలు ఇవ్వడంతో త్వరలో దేశవ్యాప్తంగా సేవలు అందించేందుకు సిద్ధమైంది. డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో యూపీఐ ఏవిధమైన పాత్ర పోషిస్తోందో.. రుణ వితరణలో యూఎల్ఐ కూడా అదే పాత్ర పోషించబోతోంది. దేశ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ జర్నీలో యూఎల్ఐ కీలక భూమిక నిర్వహించబోతోందని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. బెంగళూరులో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన దీనిపై మాట్లాడారు. భూ రికార్డులు మొదలుకొని, ఇతర ముఖ్యమైన డిజిటల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా యూఎల్ఐ పనిచేస్తుందని చెప్పారు. దీనివల్ల రుణ ఆమోద పక్రియ సరళతరం కానుందని తెలిపారు. రుణం పొందేందుకు డాక్యుమెంటేషన్ పక్రియ అవసరం ఉండదని శక్తికాంతదాస్ వివరించారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ, వ్యవసాయ రుణాల జారీ వేగవంతం కానుందని పేర్కొన్నారు. గతేడాది ఆగస్టు 17న ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్ పేరిట పైలట్ ప్రాజెక్టును లాంచ్ చేశారు. ఆర్‌బీఐకి చెందిన రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ ద్వారా దీన్ని చేపట్టారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు సెకన్లలో జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే భారతదేశంలో రిటైల్ డిజిటల్ చెల్లింపు వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే వచ్చినయూపిఐ చెల్లింపు వ్యవస్థ విజయవంతమైంది. ఈ నేపథ్యంలో రుణ ఆమోదం వ్యవస్థ క్రమబద్ధీ కరించబడుతుందని, తద్వారా చాలా తక్కువ సమయంలో ప్రజలకు రుణాలు ఇవ్వబడతాయన్నారు. తక్కువ మొత్తంలో రుణాలు తీసుకునే వారు దీని వల్ల ఎంతో ప్రయోజనం పొందుతారని గవర్నర్ అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ తర్వాత యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ ని త్వరలో దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ తెలిపారు. ఈ ప్లాట్‌ఫారమ్‌లో బహుళ డేటా ప్రొవైడర్‌లతో పాటు రుణ సంస్థలు వివిధ రాష్ట్రాల భూ రికార్డులను కూడా కలిగి ఉంటాయన్నారు. దీని ద్వారా మరింత డిజిటల్ సమాచారం అందుబాటులో ఉంటుందని శక్తికాంత దాస్ చెప్పారు. దీంతో చిన్న, గ్రామీణ ప్రాంతాల వ్యక్తులకు తక్కువ సమయంలో సులభంగా రుణాలు ఇవ్వవచ్చన్నారు. ఈ వ్యవస్థ ద్వారా భారీ డాక్యుమెంటేషన్ నుంచి బయటపడతారని చెప్పారు. ముఖ్యంగా వ్యవసాయం, ఎంఎస్ఎస్ఈ రంగానికి సంబంధించిన వ్యక్తులు రుణం తీసుకోవాలనుకునే వారికి మంచి ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

## కొనసాగుతున్న హైడ్రా దూకుడు

మొదటి పేజీ తరువాయి...

ఆడిందే ఆటగా, పాడిందే పాటగా సాగింది. హైడ్రా రావడంతో నగర పరిధిలో చర్యలు చేపడుతోంది. ఇటీవల సినీనటుడు నాగార్జునకు చెందిన మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్‌ను అధికారులు కూల్చివేశారు. కూల్చివేతలను అడ్డుకునేందుకు ఆయన హైకోర్టును సైతం ఆశ్రయించారు. అయితే ఈ లోపే అధికారులు దాన్ని నెలమట్టం చేశారు. మరోవైపు బీఆర్ఎస్ నేత, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి చెందిన అనురాగ్ యూనివర్శిటీపై కూడా ఆరోపణలు వచ్చాయి. అక్రమంగా భూములు కబ్జా చేసి నిర్మాణాలు చేశారంటూ ఆయనపై ఇప్పటికే పలు కేసులు నమోదు అయ్యాయి. మరోవైపు అధికార పార్టీ నేతలను సైతం హైడ్రా వదిలిపెట్టడం లేదు. ఇలా చిన్నా, పెద్ద తేడా లేకుండా హైడ్రా ఆక్రమణదారుల బెండు తీస్తోంది.



## పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల కిరాతకం

మొదటి పేజీ తరువాయి...

అటుగా వస్తోన్న బస్సులు, ట్రక్కుల్లో నుంచి ప్రయాణికుల్ని దింపి, వారి గుర్తింపు తనిఖీ చేశారు. తర్వాత వారిపై కాల్పులు జరపడంతో 23 మంది మృతి చెందారు. అంతేగాకుండా వాహనాలకు నిప్పుపెట్టారు. పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన ప్రయాణికులే లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు మీడియా పేర్కొంది. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. బలూచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్టీ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలోనూ ఈ తరహా ఘటనలు చోటుచేసుకున్నాయి. గతేడాది అక్టోబర్‌లో పంజాబ్‌కు చెందిన ఆరుగురు కూలీలను గుర్తుతెలియని సాయుధులు కాల్చి చంపారు. బలూచిస్థాన్‌లోని కెచ్ జిల్లాలో ఆ దారుణం చోటుచేసుకుంది. అవి లక్షిత హత్యలని అప్పట్లో పోలీసులు పేర్కొన్నారు. 2015లో జరిగిన ఘటనలో 20 మంది నిర్మాణ రంగ కార్మికులు కన్నుమూశారు.

## ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి

మొదటి పేజీ తరువాయి...




(భూముల క్రమబద్దీకరణ) పథకాన్ని పూర్తి ఉచితంగా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. ఒకవైపు రుణమాఫీ కాక, రైతు బంధు రాక రైతన్నలు ఆవేదన చెందుతుంటే, మరోవైపు విషజ్వరాలతో సామాన్య ప్రజలు ఆసుపత్రుల పాలై, ఖర్చులు భరించలేక అల్లాడుతున్నారు. ఇలాంటి ప్రధానమైన సమస్యలను పరిష్కరించి ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన మీ ప్రభుత్వం, ఎల్ఆర్ఎస్ ఫీజులు వసూలు చేయాలని కలెక్టర్ స్థాయి నుంచి పంచాయతీ సెక్రెటరీ వరకు ఉన్న యంత్రాంగం మీద తీవ్ర ఒత్తిడి చేస్తున్నది. పంచాయతీ సెక్రెటరీలు, బిల్ కలెక్టర్లు రోజుకు మూడు నాలుగు సార్లు ఫోన్లు చేస్తూ ప్రజలను వేధిస్తున్నారు. ఫీజులు చెల్లించకుంటే లేఅవుట్లు రద్దు చేస్తామంటూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారు. డిమాండ్ నోటీసులు ఇస్తూ టా÷-గ్గ÷ట్లు పెట్టి మరీ మొత్తం 15వేల కోట్లు వసూళ్లు చేయాలని ఆదేశాలివ్వడమంటే ప్రజల రక్తమాంసాలను పీల్చడమే. మీ ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎల్ఆర్ఎస్ అంటే దోపిడీ అన్న మీరు.. ఈ రోజు ప్రజలనెందుకు దోపిడీ చేస్తున్నారో సమాధానం చెప్పాలి. నాడు ఫ్రీఫ్రీఫ్రీ అని, నేడు ఫీజు ఫీజు ఫీజు అంటున్నారు. ప్రజలు దాచుకున్న సొమ్మును నిలువునా దోచుకునే కుట్ర చేస్తున్నారు. స్వయంగా మీతో సహా ప్రస్తుతం మీ కేబినెట్‌లో సహచరులుగా ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వంటి నేతల మాటలను మీకు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయించే బాధ్యత బీఆర్ఎస్ తీసుకుంటుందని స్పష్టం చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి: ఎంపీ రఘునందన్ రావు

**సభ్యత్వ నమోదు సన్నాహాలు**
**ముఖ్య అతిథిలుగా వచ్చిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు**
**చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

మొయినబాద్ ఆగస్టు 26(ప్రభాత ఉదయం ) స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు, బిజెపి సభ్యత్వ నమోదు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి ఎం రఘునందన్ రావు పిలుపునిచ్చారు. సోమవారం మోహినా బాద్ మండలంలోని మండల పరిధిలోని అజీజ్ నగర్ గ్రామ సమీపంలో గల చాందిని గార్డెన్ లో బీజేపీ సభ్యత్వ నమోదు సన్నాహక కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి ప్రారంభమైయ్యే మెంబెర్ షిప్ కార్యక్రమనికి బూత్ స్థాయి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు . ప్రతి ఒక్క కార్యకర్త 200 మందిని సభ్యత్వం చేయించాలన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లాలో అత్యధిక బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొత్తం ఆరు లక్షల సభ్యత్వాన్ని పూర్తి చేయాలి, ప్రజల దగ్గరికి వెళ్లి మన పార్టీ పెట్టుకున్న టార్గెట్ ని పూర్తిచేసి రాష్ట్రం లోనే మొదటి స్థానంలోఉ ఒడేలా చూడాలని కోరారు. చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... దేశంలోనే రంగారెడ్డి జిల్లా రూరల్ ఏరియా మొదటి స్థానం లో ఉండాలి ఎలక్షన్ లో పాల్గొన్నంటే సభ్యత్వం లో పాల్గొనాలి బీజేపీ దళితులకు వ్యతిరేకం అనే దుష్ప్రచారం వ్యతిరేకించాలి, బీజేపీ సిద్ధాంతం కోసం, దేశం కోసం పనిచేసే పార్టీ, మనకు మీడియా అవసరం లేదు ప్రజలే మనకు మీడియా విధానం, సిద్ధాంతం లేని పార్టీ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా లో మహిళ సభ్యత్వాన్ని పెంచాలి, ఏబీవీపీ, పార్టీ అన్ని మోర్చా





విభాగాలను ఇందులో భాగస్వామ్యం చేయాలి మెదక్ ఎంపీ రఘునందన్ రావు:పార్టీ రంగారెడ్డి జిల్లా సభ్యత్వ ఇంచార్జ్ గా నియమించినందుకు పార్టీ కి కృతజ్ఞతలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఈ సభ్యత్వ నమోదు టార్గెట్ మించి పూర్తి చేయాలి మెదక్ లో బిఅరెస్ ని ఓడించడంలో బూత్ స్థాయి కార్యకర్తలే మ్యుక భూమిక పోషించారు, బిఅరెస్ ఎన్ని డబ్బులు పంచిన మా కార్యకర్తల కృషి ముందు పని చేయలేదు బీజేపీ మెజారిటీ తో గెలిసింది బీజేపీ నాయకులకు సభ స్టేజి పైన స్థానం కాదు ప్రజల గుండెల్లో స్థానం, ప్రజల్లో మంచిపేరు అన్నివిధాల అందుబాటులో ఉండే వారికే విజయం వరిస్తుంది వచ్చే నవంబర్ లో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది కాబట్టి మనం ప్రజలకు అందుబాటులో ఉ ఒడాలి ఒక బూత్ కి 200 మందిని పార్టీ మెంబెర్ షిప్ చేయించాలి, నిజాయితీగా మెంబెర్ షిప్ చేయించిన వారిని స్థానిక సంస్థ ఎన్నికల్లో, పార్టీ పదవుల్లో అవకాశం కల్పిస్తాం మెదక్ లో నేను గెలుస్తాను అని నమ్మి నన్ను అభినందించిన వ్యక్తి విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ కూడా బీజేపీ పార్టీ గెలవాలి, ఆ లక్ష్యం పెట్టుకొని బీజేపీ వారు పని చేయాలి దుబ్బాక లో 1,90,000 ఓటర్లలో యాభై వేల మందిని మెంబర్ షిప్ చేశారు, అలాగే రంగారెడ్డి జిల్లా బీజేపీ అడ్డా అనేలా మెంబర్ షిప్ చెయ్యాలి, ప్రధాని మోడీ, అమిత్ షా ఎప్పుడు వచ్చినా రంగారెడ్డి జిల్లా గుర్తుంచుకునేల సభ్యత్వం చేయాలి మోడీ దేశ నాయకుడు కాదు ప్రపంచ నాయకుడు ఆయన మార్గదర్శనం లో ప్రపంచంలోనే అత్యంత సభ్యత్వం కలిగిన పార్టీ గా అవతరించింది జీవో 111 లో పెద్ద వ్యక్తులకు ఫార్మ్ హౌస్ లు ఉన్నాయి, బీజేపీ లో హైడ్రా విషయంలో రెండు మాటలు లేవు, అందరం ఒకే మాట పై ఉన్నాం, చెరువులు, కుంటలు, నాలా లు, బఫర్ జోన్ లో ఉన్నవి అన్ని కులగొట్టాలనే విధానం పై కట్టుబడి ఉన్నాం హైడ్రాకి బీజేపీ వ్యతిరేకం కాదు స్వాగతిస్తున్నాం, హైడ్రా విషయంలో కాంగ్రెస్, బిఅరెస్ రాజకీయాలు చేస్తూ కాలయాపన చేస్తున్నారు తప్ప చిత్తశుద్ధితో పని చేయడంలేదు రాష్ట్రంలో హైడ్రా ఒక్కటే లేదు ప్రజలు విష జ్వరాలు వస్తుంటే, విద్యార్థుల సమస్యలు, రైతుల సమస్యలు, గ్రామ సమస్యలు ఇలా చాలా సమస్యలపై రేవంత్ రెడ్డి దృష్టి సారించాలి, అలాగే దేవాలయ భూములను కబ్జా చేస్తే వాటిని కూల్చాలని, వాటిని కాపాడడానికి వ్యవస్థను ఏర్పాటుచేయాలి.





చిన్ని కృష్ణుని వేషధారణలో కుమారి అవిఘ్న.. గోపిక వేషధారణలో..

## కృష్ణాష్టమి సందర్భంగా ప్రతి ఇంట్లో శ్రీకృష్ణుడు గోపిక వేషధారణలతో ముస్తాబైన చిన్నారులు

బుద్వేల్, ఆగస్టు(ప్రభాత ఉదయం): చిన్ని కృష్ణులు, గోపిక వేషధారణలతో ప్రతి ఇంట్లో చిన్నారులు కనువిందు చేశారు. కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా తమ ఇళ్లలో ఉన్న చిన్నారులను శ్రీకృష్ణుని రూపంలో, గోపిక వేషధారణలతో అందంగా అలంకరించారు. చిన్నారులు చూడముచ్చటగా కనిపించారు. వారిని చూసి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆనంద పరవశులయ్యారు.

## ఆరాంఘర్ రైల్వే ట్రాక్ పరిసరాలలో వ్యర్థ రసాయనాల డంప్‌తో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు

బుద్వేల్, ఆగస్టు26(ప్రభాత ఉదయం): ఆరాంఘర్ రైల్వే ట్రాక్ నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు గత వారం రోజులుగా ముక్కుపుటలదిరే కెమికల్ వాసన వస్తుండటంతో స్థానికులతో పాటు ఆ మార్గంలో నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. కొందరు అక్రమార్కులు రాత్రి పూట ఇతర ప్రాంతాల నుంచి వ్యర్థ కెమికల్ ను తీసుకొచ్చి పక్కనే ఉన్న కాలువలో డంప్ చేస్తుండటం వలన ఈ వాసన వస్తున్నట్లు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. దీనిపై పోలీసులు, మీడియా, పత్రిక ప్రతినిధులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రగతి భవన్‌లో వినాయక మండపాల నిర్వాహకులతో మాట్లాడుతున్న మైలార్ దేవ్ పల్లి ఇన్స్ పెక్టర్ పి. నరేందర్

## వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జోత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి: ఇన్స్ పెక్టర్ పి. నరేందర్

బుద్వేల్, ఆగస్టు26(ప్రభాత ఉదయం): వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జోత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించుకోవాలని మైలార్ దేవ్ పల్లి ఇన్స్పెక్టర్ పి నరేందర్ మండపాల నిర్వాహకులకు తెలియజేశారు. సోమవారం మైలార్ దేవ్ పల్లి ప్రగతి భవన్ లో మండపాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. మండపాల నిర్వాహకులు వినాయకులు ఎక్కడెక్కడ ప్రతి ష్టి స్తున్నారో పోలీసుల కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి మండపం వద్ద ఉదయం, రాత్రి వేళలలో మండపాల నిర్వాహకులు కాపలా ఉండాలన్నారు. నిమజ్జనోత్సవాల ను వెలుగు పూట తొందరగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు రాములు, పైడి నాయుడు, కృష్ణ , సత్యకుమార్‌లు పాల్గొన్నారు.

## కొడుకు పుట్టి మరణించడంతో మనస్థాపానికి గురైన తండ్రి ఆత్మహత్య



బుద్వేల్, ఆగస్టు26(ప్రభాత ఉదయం): కుమారుడు పుట్టి మరణించడంతో మనస్థాపానికి గురైన తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మైలార్ దేవ్ పల్లి డివిజన్ పద్మశాలిపురం బస్తీలో సోమవారం తెల్లవారుజామున జరిగింది. వివరాలు ఈ విధంగా ఉ న్నాయి. పద్మశాలి పురం కు చెందిన విభూది గోపాల్ కు ఇద్దరు కొడుకులు, ఇద్దరూ అమ్మాయిలు సంతానం. పెద్ద కుమారుడు ఆంజనేయులు( 26) వివాహం సంవత్సరం క్రితం దేవరకొండకు చెందిన సరిత అనే యువతీతో జరిగింది . వారం రోజుల క్రితం వారికి ఒక బాబు పుట్టి మరణించాడు . అప్పటినుంచి ఆంజనేయులు మనస్థాపానికి గురయ్యాడు. కుటుంబ సభ్యులు ఎంత చెప్పినా వినిపించుకోలేదు. ఆదివారం రాత్రి అందరూ నిద్రపోయారు. సోమవారం ఉదయం కొడుకు ఎంతకు నిద్ర లేవకపోవడంతో కుటుంబ సభ్యులు ఆంజనేయులు ను నిద్ర లేపడానికి తలుపులు కొట్టగా ఆయన నుంచి ఎలాంటి స్పందన కనిపించలేదు. కిటికీలోంచి చూడగా ఫ్యాన్ కు చున్నీ తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న మైలార్ దేవ్ పల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పద్మశాలిపూరం లో విషాద ఘటన. విషాదం లో మునిగి పోయిన కుటుంబ సభ్యులు. తనకు పండంటి మొగ బిడ్డ పుట్టి చనిపోయాడని తీవ్ర మనస్తాపం చెందిన అంజనేయులు. గదిలో ఫ్యాన్ కు ఉరి చేసుకొని బలవన్మరణం. ఎంతకీ కొడుకు బయటకి రాకపోవడం తో తలుపులు తట్టిన తల్లి. ఫ్యాన్ కు వ్రేలాడుతూ కనిపించిన కొడుకు. కన్నీరు మున్నీరుగా విలపించిన తల్లిదండ్రులు. 100కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన కుటుంబ సభ్యులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కాప్స్.



చైతన్య విలాస్ కాలనీ అమ్మాయిల కృష్ణాష్టమి వేడుకలు ఇస్తున్న పూజారులు

## చైతన్య విలాస్ కాలనీ రామాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

రాజేంద్రనగర్, ఆగస్ట్ 26(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి చైతన్య విలాస్ కాలనీ రామాలయంలో కృష్ణష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంకాలం 6గంకు శ్రీ కల్పతరు మ్యూజిక్ అకాడమీ హరిణి మఱియు శిష్యబృందంచే నిర్వహించిన సంగీత కార్యక్రమం ఆలరింపజేసింది. అనంతరం నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం లో యువతి యువకులు చిన్నారులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



కృష్ణాష్టమి సందర్భంగా ఏర్పాటుచేసినా కార్యక్రమంలో ఉట్టి కొడుతున్న యువతి

# ఒకే రిజిస్ట్రేషన్ నెంబర్‌పై రెండు ఆటోలు



**ఒకే నెంబర్‌తో రెండు ఆటో లు**

బుద్వేల్, ఆగస్టు26 (ప్రభాత ఉదయం): ఒకే నెంబర్‌పై రెండు ఆటోలు తిరుగుతుండగా ఈ రెండు ఆటోలను తనిఖీలలో భాగంగా రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు... రాజేంద్రనగర్ సర్కిల్ దుర్గా నగర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒకే రిజిస్ట్రేషన్ తో ఉన్న రెండు వాహనాలు ట్రాఫిక్ పోలీసులకు కనిపించాయి. వెంటనే అలర్ట్ అయిన ట్రాఫిక్ పోలీసులు రెండు ఆటోలను స్వాధీనం చేసుకుని విచారించగా అందులో ఒకటి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ మరొకటి అదే నెంబర్ తో నెంబర్ ప్లేట్ పెట్టుకొని ఆటో నడిపిస్తున్నట్లుగా పోలీసులు గుర్తించారు. రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్న ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.... రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ నిమిత్తం ఈ రెండు ఆటోలను మైలార్ దేవ్ పల్లి పోలీసులకు అప్పగించారు.



# రాజేంద్రనగర్ సర్కిల్‌లో కన్నుల పండుగగా కృష్ణాష్టమి వేడుకలు

బుద్వేల్, ఆగస్టు26(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. దేవాలయాలు , పాఠశాలలో చిన్ని కృష్ణులు, ,గోపిక ల వేషధారణ లో చిన్నారులు ఆకట్టుకున్నారు.

**ఇస్కాన్ టెంపుల్‌లో...**

అత్తాపూర్ హుడా కాలనీలో గల ఇస్కాన్ టెంపుల్‌లో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గత వారం రోజులుగా ఇస్కాన్ టెంపుల్ లో వేడుకలు నిర్వహిస్తున్నారు . బలరాముని జయంతి నుంచి కృష్ణాష్టమి వరకు అన్నదానాలు , పూజలు, భజనలు నిర్వహించారు. ఇస్కాన్ టెంపుల్ కమిటీ అధ్యక్షులు సీతారాం దాస్, చైతన్య అవతార్ దాస్, ఎస్. హరిదాస్, రాధాకాంత్ దాస్, మధుర్ కన్నయ్య దాస్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు.

**శివరాపల్లి శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో...**

శివరాంపల్లి శ్రీ సరస్వతి శిశు మందిర్ , అత్తాపూర్ ఢిల్లీ బచ్ పన్ స్కూల్ లలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.




అత్తాపూర్ లోని ఢిల్లీ బచ్ పన్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న చిన్నారులు..



శివరాంపల్లి శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో చిన్ని కృష్ణులు, గోపికల వేషధారణలో చిన్నారులు



ఇస్కాన్ టెంపుల్ లో శ్రీ కృష్ణుని దర్శించుకుంటున్న భక్తులు



అత్తాపూర్ హుడా కాలనీ లోని ఇస్కాన్ టెంపుల్ లో కృష్ణాష్టమి వేడుకలు



చిన్ని కృష్ణుని వేషధారణ లో జి. రియాన్షి రెడ్డి



యి. అర్జున్ రెడ్డి



దృశ్యల్ రెడ్డి



గోపిక వేశదారణలో అన్విత్రా రెడ్డి

# హైడ్రా పనితీరును భేష్... చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

## చెరువులు కాలువలకు మోక్షం కలిగించాలి

### హైడ్రాకు మూడు సూచనలు చేసిన విశేశ్వర్ రెడ్డి


మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శంషాబాద్, ఆగస్ట్ 26 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ పరిధిలో హైడ్రా చేపడుతున్న కూల్చివేతల కార్యక్రమాన్ని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి సమర్థించారు. హైడ్రా పనితీరు బేష్ గా ఉన్నదని పేర్కొన్నారు. అయితే బిజెపి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్. రఘునందన్ రావు. శాసనసభ్యుడు కాటిపల్లి వెంకట రమణారెడ్డి సూచించిన విధంగా అందులో ఉన్న కొన్ని లోపాలను సవరించి ముందుకు సాగితే మంచి ఫలితాలు ఉ ంటాయని ఆయన స్పష్టం చేశారు. సోమవారం శంషాబాద్ లోని తొండుపల్లి వద్ద మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చేపట్టిన హైదరాబాద్ ఆపరేషన్ ను అభినందించారు. జన్వాడలో కేటీఆర్ నిర్మించిన ఫామ్ హౌస్ తనది కాదు అని పేర్కొనడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ ఫామ్ హౌస్ గురించి ఏ చిన్న పిల్లాడిని అడిగినా అది కేటీఆర్ ది అని చెప్తారని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో విచ్చలవిడిగా సాగిన చెరువులు. కాలువలు. శిఖం భూముల ఆక్రమణ దారులు అదేవిధంగా దేవాదాయ భూములను ఆక్రమించిన వారిని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన మూడు సూచనలు చేశారు. ఆక్రమణలకు పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కూల్చివేసిన ప్రాంతాల్లోని వ్యర్థ పదార్థాలను వారి ఖర్చులతోనే తొలగించి చెరువులు కాలువలకు యధాస్థితి తీసుకురావాలని విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. అదే సమయంలో బిల్డర్ల దగ్గర ప్లాట్లు ఖరీదు చేసి నష్టపోయిన వారిని బాధితులుగా గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని సూచించారు. అక్రమాలకు పాల్పడిన వారితో పాటు వారికి సహకరించిన ప్రభుత్వ అధికారులపై కూడా కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కేటీఆర్ ఫామ్ హౌస్ చెరువులో లేనప్పటికీ 111 జీవో పరిధిలో ఉండడంతో పాటు అక్కడ ఉన్న ఛానల్ ఫీడర్ ను ధ్వంసం చేసి నిర్మించారని దీనిని తీవ్రమైన నేరంగా పరిగణించాలని విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి. ఏ. స్వర్ణలత భీమార్జునారెడ్డి.కొండ పరమేష్ గౌడ్. కొండ ప్రవీణ్ గౌడ్. కోనమోల దేవేందర్. కుమారి. బాతుకు శ్రీనివాస్ యాదవ్. తిరుపతి. కొలను జగ్జీవన్ రెడ్డి. గాజుల రాహుల్. సుఖేందర్.మునగాల రాజిరెడ్డి. వీరేందర్ రెడ్డి. మహిపాల్ రెడ్డి. విజయ భాస్కర్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.


టేక్కలయ్య దర్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జి ఎంఆర్

# అన్ని మతాల సారాంశం ఒక్కటే: ఎమ్మెల్యే జిఎంఆర్

### ఘనంగా కొత్తకోట టెక్కలయ్య దర్గా ఉర్సు ఉత్సవాలు

కొత్తకోట, ఆగస్ట్ 26(ప్రభాత ఉదయం) అన్ని మతాల సారాంశం ఒకటేనని దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు గివెనోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో టెక్కలయ్య దర్గా ఉర్సు సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ఉ ర్సు ఉత్సవాలలో పాల్గొని దర్గాను దర్శించుకుని ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల వినియోగంతో ఆరోగ్యం సొంతం

### పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. ఖాదర్ వలి

### సిరిధాన్యాలతో జీవనసిరి'పై జరిగిన 3 రోజుల అవగాహన సదస్సు




శంషాబాద్, ఆగస్టు 26(ప్రభాత ఉదయం) సిరిధాన్యాలను మనం నిత్యం తీసుకునే ఆహారంలో వినియోగిస్తే ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని పద్మశ్రీ పురస్కార గ్రహీత, స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఖాదర్ వలి సూచించారు. మన పూర్వీకుల ఆహార అలవాట్లను చిరుధాన్యాలను పక్కకు నెట్టి బియ్యం, గోధుమలు లాంటి ఆహారధాన్యాలను ఉ పయోగించేలా మన జీవనశ్కెలి మారిందని, వీటి ఫలితమే నేడు మానవ సమాజాన్ని పట్టి పీడిస్తోన్న అతి పెద్ద సమస్య అనారోగ్యం అన్నారు. ప్రజలు అవసరాలను పక్కకు నెట్టి అనుకరణలకు ప్రాధాన్యతనివ్వడానికి బానిసల్కెపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగమే విపరీతంగా ప్లాస్టిక్ వాడకం, ప్రాసెసింగ్ ఫుడ్, జంక్ ఫుడ్ మొదలగు విదేశీ ఆహార అలవాట్లను అలవాటు చేసుకోవడంతో పాటు కృత్రిమమ్కెన సౌందర్య సాధనాలను విపరీతంగా ఉ పయోగించడం లాంటివి విదేశాల నుండి మనం దిగుమతి చేసుకున్నవే. మనలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నామని స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఖాదర్ వలి స్పష్టం చేశారు. గడచిన వందేళ్ళలో మారిన జీవన విధానం, ఆహార ఉత్పత్తి పద్ధతి, తీసుకునే ఆహారంలో చోటు చేసుకున్న మార్పులే ఈ విపత్తుకి కారణమని చెప్పారు. ఈ సమస్యకు సిరిధాన్యాలు, కషాయాలే పరిష్కారమని గత 3 రోజులుగా హైదరాబాద్ ముచ్చింతల్‌లోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో 'రైతునేస్తం ఫౌండేషన', 'స్వర్ణభారత్ ట్రస్ట్' సహకారంతో 'కర్షక సేవా కేంద్రం' నిర్వహణలో జరుగుతున్న 'సిరిధాన్యాలతో జీవనసిరి' అవగాహన కార్యక్రమంలో డాక్టర్ ఖాదర్ వలి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణభారత్ ట్రస్ట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డి.వి.ఎన్. రావు, రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వేంకటేశ్వరరావు, డాక్టర్ సరళా ఖాదర్ పాల్గొన్నారు. 150 ఏళ్ల క్రితం మధుమేహం అంటే ఎవరికీ తెలియదని, కానీ నేడు దేశవ్యాప్తంగా ప్రతి 100 మందిలో 20-25% మంది మధుమేహంతో బాధపడుతున్నారని డా. ఖాదర్ వలి అన్నారు. పుట్టే ప్రతి 100 మంది పిల్లల్లో 10 నుండి 15 మంది బుద్ధిమాంధ్యంతో పుడుతున్నారని వివరించారు. ఈ సమస్యలన్నిటికి పోషకాలు లేని ఆహారం తీసుకోవడమే ప్రధాన కారణమని తెలిపారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం కొర్రలు, అండుకొర్రలు, ఆరికలు, సామలు, ఊదలతో పాటు కషాయాలను ఆహారంగా తీసుకుంటే ఆరు నెలల్లో ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడుతుందని డాక్టర్ ఖాదర్ వలి వివరించారు. పాలు, టీ, కాఫీ, ప్లాస్టిక్ కవర్లలో, శుద్ధిచేసిన ఆహారాలను మానేయాలని సూచించారు. మధుమేహం, బీపీ, థైరాయిడ్ వంటి రోగాలను నయం చేసే శక్తి 5 సిరిధాన్యాలకు, కషాయాలకు ఉందని డాక్టర్ ఖాదర్ వలి వివరించారు.



# ఘనంగా మాజీ మేయర్ దివంగత కృష్ణ స్వామి ముదిరాజ్‌కు నివాళులు

కూకట్‌పల్లి, ఆగస్టు 26 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీలో ముదిరాజ్ సంఘ వ్యవస్థాపకులు, సంఘ సంస్కర్త, మాజీ మేయర్ కీ.శే. శ్రీ కృష్ణ స్వామి ముదిరాజ్ 131వ జయంతి వేడుకలు బాలానగర్ శోభన బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద కూకట్ పల్లి ముదిరాజ్ బంధువులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్ ముదిరాజ్, స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



కొవ్వొత్తుల తో నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు

# ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్లకు రక్షణ కల్పించాలి

### పీజీ విద్యార్థిని మౌనిత దెబ్నత్ అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి..

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్...

కూకట్‌పల్లి, ఆగస్టు 26 (ప్రభాత ఉదయం) ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్లకు రక్షణ కల్పించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ నగర్ లో యూత్ కాంగ్రెస్ యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కోవొత్తుల శాంతి ర్యాలీలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. జూనియర్ డాక్టర్లకు రక్షణ కల్పించాలని, మౌనిత దెబ్నత్ కుటుంబానికి న్యాయం చేయాలని యువకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే దోషులను శిక్షించాలని, ఎంతో ఉజ్వలమైన భవిష్యతు కలిగి ఒక డాక్టరగా సమాజానికి ఎంతో సేవ అందించాల్సిన మౌనిత దెబ్నత్ జీవితం ఈ విధంగా ముగిసిపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఇంతటి దుర్మార్గనికి ఒడికట్టిన వారిని తక్షణమే శిక్షించాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఆఖరికి ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్లకు ఆసుపత్రిలో రక్షణ లేకుండా పోతోందని, విధుల్లో ఉన్న డాక్టర్లే అత్యాచారానికి గురవుతుంటే దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, డివిజన్ నాయకులు, యువకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణారావు

# అనారోగ్యానికి గురైన బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

కూకట్‌పల్లి, ఆగస్టు 26 (ప్రభాత ఉదయం): కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడ ప్రాంతానికి చెందిన బాలానగర్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ సీనియర్ ఉద్యమ నాయకుడు శంకర్ గౌడ్ గత కొద్ది రోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ సూరారంలోని మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారిని సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి మెరుగైనా వైద్యం అందించాలని కోరారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ శంకర్ గౌడ్ త్వరగా కోలుకోవాలని ఆర్థిక సహాయం అందజేశారు.


క్రీడాకారులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

# క్రీడలతో విద్యార్థులకు మంచి భవిష్యత్

### ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

### స్టేట్ మీట్ విజేతలను సన్మానించిన ఎమ్మెల్యే

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు26(ప్రభాత ఉదయం) క్రీడలు విద్యార్థులకు భవిష్యత్తులో ఎంత దోహదపడతాయని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ మెదక్ లో నిర్వహించిన స్టేట్ మీట్ లో విజేతలుగా నిలిచిన అథ్లెటిక్స్ జయలక్ష్మి 800మీటర్ల గోల్డ్ మెడల్, గణేష్ జావేలిన్ త్రో సిల్వర్ మెడల్, మహేష్ ట్రిపుల్ ఛైజ్(3%ఎఎ%) బ్రాంజ్ మెడల్ సాధించిన క్రీడాకారులను గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ... భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించి జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని మీ తల్లిదండ్రులకు, మన గద్వాలకు మంచి పేరు తీసుకురావాలని అభిందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహులు, గోవిందు, పిఈటి కృష్ణయ్య అసోసియేషన్ అధ్యక్షులు, వెంకట్రాములు, సతీష్, నగేష్, రఘు, అశోక్, బీసన్న, తదితరులు పాల్గొన్నారు.




# ప్రారంభమైన జమ్మిచేడు జమ్ములమ్మ కళ్యాణోత్సవం

### ఆకట్టుకున్న కళాకారుల నృత్యాలు

గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు26(ప్రభాత ఉదయం)కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా కొలిచే జమ్మిచేడు జమ్ములమ్మ కళ్యాణోత్సవం సందర్భంగా కళాకారులు వివిధ రూపాలలో దర్శనమిచ్చి భక్తులను భక్తి పరవశంలో ముంచెత్తారు. కళాకారుల నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి జములమ్మ ఆలయం నుంచి కళాకారులు ప్రత్యేక ఆకర్షణలో నృత్యాలు చేస్తూ జమ్మిచేడులోని ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకున్నారు ఆలయ పరిసరాలలో జరిగిన ఎదుర్కొళ్ళ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ఆక్రమణలకు తొలగించి ట్రాఫిక్ సమస్యలను తీర్చండి

### ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన కౌన్సిలర్లు


ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న స్థానిక నాయకులు

శంషాబాద్, ఆగస్టు 26 (ప్రభాత ఉదయం): తొండుపల్లి వద్ద జాతీయ రహదారిని ఆక్రమించి ఏర్పాటు చేసిన నిర్మాణాలను తొలగించి కోరుతూ చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా రంజిత్ రెడ్డికి స్థానిక నాయకులు వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై తొండుపల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణం నత్త నడకన కొనసాగుతుండడంతో రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక కౌన్సిలర్లు చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. రోడ్డు పనులను పరిశీలించడానికి సోమవారం ఇక్కడికి విచ్చేసిన కొండా విశ్వేశ్వర్ రెడ్డిని స్థానిక కౌన్సిలర్లు పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్. పెదిరిపాటి రాణి యాదయ్య గౌడ్ . కొండ ప్రవీణ్ గౌడ్. మాజీ ఉప సర్పంచ్ పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్. తదితరులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి స్థానిక సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. తొండుపల్లి వద్ద 200 అడుగులు ఉండాల్సిన రోడ్డును ఆక్రమించి అనేక అక్రమ కట్టడాలు వెలిశాయని. డబ్బాలు వేస్తూ యదేచ్ఛగా రోడ్డును ఆక్రమిస్తున్నారని తెలిపారు. దీనితో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం జరుగుతున్నదని ప్రతిరోజు ఉదయం సాయంత్రం మధ్యాహ్నం అని తేడా లేకుండా గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతుందని వారు ఎంపీ కి వివరించారు. మరోవైపు ఔటర్ రింగ్ రోడ్ టోల్గేట్ ఎగ్జిట్ 16 ఉండడంతో రింగ్ రోడ్డు పైకి వెళ్లాల్సిన భారీ వాహనాలు కిలోమీటర్ వరకు క్యూ కడుతున్నాయని తెలిపారు. రింగ్ రోడ్డుపై అదనంగా మరో రెండు ఎంట్రీ గేట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రావడానికి పోవడానికి రెండు గేట్లు మాత్రమే ఉండడంతో ట్రాఫిక్ జామ్ అవుతున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఓ ఆర్ ఆర్ అధికారులతో చర్చించి ఇక్కడ ఎగ్జిట్ గేట్ల సంఖ్యను పెంచే విధంగా చూడాలని కోరారు. ఎంపీ మైలారదేవ్పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి. ఏ భీమార్జునారెడ్డి ఉన్నారు. విశ్వేశ్వర్ రెడ్డిని కలిసిన వారిలో స్థానిక నాయకులు కొండా పరమేష్ గౌడ్ . బాతుకు శ్రీనివాస్ యాదవ్. బాతుకు మహేష్ యాదవ్. ఇంజమూరి రాజు. కొమ్ము గంటి రాజు గౌడ్. ప్రసాద్ గౌడ్ మునగాల రాజిరెడ్డి.. రాహుల్. వీరేందర్ రెడ్డి. నాగరాజు గౌడ్ తదితరులు ఉన్నారు.


కృష్ణాష్టమి సందర్భంగా ఆలయంలో పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్

# ఆత్మకూరులో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమీ వేడుకలు

ఆత్మకూరు,ఆగస్టు26(ప్రభాత ఉదయం) మక్తల్ నియోజకవర్గం లోని ఆత్మకూర్ పట్టణ కేంద్రంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో గోపాల కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృష్ణాష్టమి వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవి కుమార్ పాల్గొని పూజ కార్యక్రమం నిర్వహించి పట్టణ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల కృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు చంద్రయ్య , కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ , పుర ప్రముఖులు సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.


ఉట్టి లాగుతున్న మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.